RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 249
సోమవారం, ఆగస్టు 24, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## మంచిమాట

కూరలో కారం ఎక్కువైతే తినడానికీ మాటలో వెటకారం ఎక్కువైతే వినడానికీ కష్టంగా ఉంటుంది.

## పాలకూర్ల భార్గవ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం



**వలిగొండ ఆగస్టు 23**
వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు తస్మా యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేశం గౌడ్ కుమారుడు పాలకూర్ల భార్గవ్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో కాలు చేతు లకు తీవ్ర గాయాలు కాగా ఆదివారం స్థానిక శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి భార్గవ్ ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యూరియా అడిగిన రైతుపై దాడి.




**దౌల్తాబాద్ ఆగష్టు 23**
యూరియా కోసం బుక్ చేసుకున్న రైతు తనకు కేటాయించిన యూరియా ఇవ్వాలని అడగడంతో దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జ్యోతి ట్రేడర్స్‌లో వివాదం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. యూరియా అడిగిన రైతుపై జ్యోతి ట్రేడర్స్ యజమాని గోపిశెట్టి శ్రీనివాస్ కుమారుడు దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించాడు.రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, బుక్ చేసుకున్న యూరియా కోసం దుకాణానికి వచ్చిన రైతుపై దాడి జరగడం పట్ల స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులతో దుకాణదారులు మర్యాదగా వ్యవహరించాలని, యూరియా పంపిణీలో పారదర్శకత పాటించాలని వారు కోరుతున్నారు. ఘటనపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు. రైతుపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా ఏకాదశి నగర సంకీర్తన కార్యక్రమం



**తుర్కపల్లి ,ఆగస్టు 23** తుర్కపల్లి మండల కేంద్రంలో ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్త బృందం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నుండి గ్రామంలోని అన్ని పురవీధులు తిరుగుతూ హరే రామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిప్పారం నాగేష్, కందుకూరి అమర్నాథ్, మడిగే వెంకటస్వామి, గని ముక్కుల వెంకట చారి, ఆకుల సిద్ధులు, పాముల జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఒకవైపు అంజయ్య నగర్ మరోవైపు ఎల్బీనగర్

- ఎల్బీనగర్‌లో అక్రమ నిర్మాణాలకు అడ్డూ అదుపూ లేదా.?
- కోర్టు కేసులున్నా కొనసాగుతున్న పనులు
- టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై తీవ్ర ఆరోపణలు
- అంజయ్యనగర్ ఘటన తర్వాత కూడా మారని పరిస్థితులు
- అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్
- సహకరిస్తున్న సెక్షన్ ఆఫీసర్, ఏసీపి పై చర్యలకు స్థానికుల డిమాండ్








**ఎల్బీనగర్,ఆగస్టు,23, మెదక్ టుడే న్యూస్:**
ఒకవైపు అంజయ్యనగర్‌లో జరిగిన ఘోర ప్రమాదం నగర ప్రజలను కలవరపెడుతుండగా.. మరోవైపు ఎల్బీనగర్‌లో అక్రమ నిర్మాణాలు యమ స్పీడుతో కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన తీరుపై స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అనేక అక్రమ నిర్మాణాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి పత్రికలో కథనాలు వచ్చిన ఫిర్యాదులు చేసిన అసలు పట్టించుకోవడం లేదని ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి.

**కోర్టు కేసులున్నా డోంట్ కేర్.?**
ఎల్బీనగర్ పరిధిలోని పలు నిర్మాణాలకు సంబంధించి న్యాయస్థానాల్లో వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, నిర్మాణ పనులు మాత్రం ఆగడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోర్టు పరిధిలో ఉన్న నిర్మాణాలపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉండగా.. పనులు నిరంతరాయంగా సాగుతున్నాయనే ఆరోపణలు అధికారుల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. కోర్టు ఆదేశాలు, జీహెచ్ఎంసీ నిబంధనలు ఉల్లంఘించబడుతున్నాయా అనే అంశంపై జోనల్ కమిషనర్, ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

**అక్రమార్కులకు అండగా అధికారిని అర్చన.?**
టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ అర్చన అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తున్నారంటూ కొందరు స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. నిర్మాణ అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, భవన నిర్మాణ నిబంధనలు, కోర్టు వివాదాలు వంటి అంశాలను పరిశీలించకుండా పనులు కొనసాగేందుకు పూర్తి సహకారం కల్పిస్తున్నారని వారు అంటున్నారు. అయితే విజిలెన్స్ విచారణ చేపిస్తే పూర్తి విషయాలు బయటికి వస్తాయని స్థానికులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ ఏసిపి అధికారుల వివరణ తీసుకుని వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది.

**లంచాల ఆరోపణలపై విచారణ ఏదీ.?**
అక్రమ నిర్మాణాలకు సంబంధించి ముడుపులు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు కూడా తీవ్రంగా వినిపిస్తున్నాయి. లంచాలు తీసుకుని అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు అంటూ స్థానికులు మండిపడుతున్నారు. అయితే ఇవి తీవ్రమైన ఆరోపణలు కావడంతో అవి నిజమా కాదా అన్నది స్టేట్ విజిలెన్స్ అధికారులచే విచారణ ద్వారా తేలాల్సి ఉంది. అవినీతి ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా.?**
నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగితే భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ నాణ్యత, ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు, భవన స్థిరత్వం వంటి అంశాల్లో నిర్లక్ష్యం జరిగితే అమాయక ప్రజలు మూల్యం చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. అంజయ్యనగర్ ఘటన నుంచి అయిన జిహెచ్ఎంసి కమిషనర్లు, జోనల్ కమిషనర్లు అధికారులు పాఠాలు నేర్చుకుని ముందస్తు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**కూల్చివేతల చర్యలు ఎప్పుడు.?**
ఎల్బీనగర్ పరిధిలో అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలపై జిహెచ్ఎంసి విజిలెన్స్, స్టేట్ విజిలెన్స్ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న నిర్మాణాల వివరాలను సేకరించి, న్యాయస్థాన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**అక్రమ నిర్మాణాలకు ఎవరు సహకరిస్తున్నారు.?**
అనుమతులు ఎలా వచ్చాయి.? ఫిర్యాదులు వచ్చిన తర్వాత ఏ చర్యలు తీసుకున్నారు.? కోర్టులో ఉండగానే నిర్మాణ పనులు ఎలా జరుగుతున్నాయి.? కోర్టు ఆదేశాలను అధికారులు ఎందుకు అమలు చేయడం లేదు.? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు బయటపడతాయని వారు అంటున్నారు. ఇప్పటికైన మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ఉన్నతాధికారులు స్పందించాలి.ఎల్బీనగర్‌ను అక్రమ నిర్మాణాల అడ్డాగా మార్చకుండా జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం పనితీరుపై స్టేట్ విజిలెన్స్ విచారణ జరిపి, తప్పు చేసిన వారు ఎవరైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రజల భద్రతే మొదటి ప్రాధాన్యంగా ఉండాలని, ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై కూడా పారదర్శక విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై మరిన్ని ఆధారాలు వెలుగులోకి వస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు తెలియజేయాలని స్థానికులు అంటున్నారు.

# రూ. 100 కోట్లతో సర్కారు బడుల అభివృద్ధి పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య: ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి





**అమీన్‌పూర్, ఆగస్టు 23:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్ పూర్ డివిజన్ పరిధిలోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కూడిన ఉచిత నాణ్యమైన విద్య త్వరలోనే అందుబాటులోకి రానుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో అమీన్‌పూర్ పరిధిలోని రెండు పడక గదుల ఇళ్ల సముదాయం, నవ్య రోడ్డు ప్రాంతాల్లో నూతన పాఠశాల భవనాల నిర్మాణానికి, కిష్టారెడ్డిపేట ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఒకే ప్రాంగణంలో పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసంతో పాటు విశాలమైన ఆటస్థలాలు, డిజిటల్ తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నిర్దేశిత గడువు లోగా పనులు పూర్తి చేసి నూతన భవనాలను అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానంద్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ కృష్ణ, విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, జగదీష్, సునీత, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాల్లోగ్రామ సర్పంచ్




**చేగుంట ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్**

చేగుంటమండల కేంద్రంలోని శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంద్రు గు స్రవంతి సతీష్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తలారి లింగం, మాల సంక్షేమ సంఘం సభ్యులు కర్నే రాములు, సిరిగోజి రమేష్, కర్నే నర్సింలు, సిరిగోజి రవి, సిరిగోజి సత్యనారాయణ, సిరిగోజి స్టాలిన్ నర్సింలు, కొండ ప్రసాద్, కర్నే బాబు, కొండి స్వామి, సిరిగోజి చిన్న నర్సింలు, సిరిగోజి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి - ఉప సర్పంచ్ రేఖా మధు

**చేగుంట నార్సింగ్ ఆగస్టు 23 మెదక్ టుడే న్యూస్**



నార్సింగ్ మండలం వల్లూర్ గ్రామంలో అర్హులైన దివ్యాంగులు ఈ నెల 25-08-2026 న మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ఉప సర్పంచ్ రేఖా మధు తెలిపారు. పక్షవాతం, కాలు, చెయ్యి, కళ్లు కనిపించని దివ్యాంగులు మీ-సేవలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని సదరం క్యాంప్ కు హాజరు కావాలన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తాను, సెక్రటరీ, పాలకవర్గ సభ్యులు అందుబాటులో ఉంటామని ఆమె పేర్కొన్నారు.

# లక్ష్మీ సాయి మెడోస్ నూతన అధ్యక్షుడికి మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ఘన సత్కారం

**- నరసింహ గౌడ్ ఆశీస్సులతోనే భారీ విజయం సాధించా: ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి**





**అమీన్ పూర్ ఆగస్టు 23: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం బీరంగూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్ అసోసియేషన్ నూతన ప్రెసిడెంట్‌గా రామకృష్ణారెడ్డి ఘన విజయం సాధించారు. లక్ష్మీ సాయి మెడోస్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా మొత్తం 367 ఓట్లకు గాను రామకృష్ణారెడ్డికి 218 ఓట్లు పోలయ్యాయి. దీంతో ఆయన తన సమీప ప్రత్యర్థిపై 69 ఓట్ల భారీ మెజార్టీతో నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.నందారం నరసింహ గౌడ్ ఆశీర్వాదం :ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరం నూతన ప్రెసి డెంట్ రామకృష్ణారెడ్డి... అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ రామకృష్ణారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ సమగ్ర అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా ముందుండాలని ఆయన సూచించారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... పెద్దలు నందారం నరసింహ గౌడ్ ఆశీస్సులు, కాలనీ వాసుల సహకారంతోనే తాను ఈ భారీ విజయాన్ని సాధించానని తెలిపారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, కాలనీ ప్రగతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర కార్యవర్గ ముఖ్యుల సమావేశం

**- సికింద్రాబాద్ బోయగూడా ముదిరాజ్ భవన్ లో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆత్మీయ సమ్మేళనం**

**- హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్ మరియు కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్**



**సికింద్రాబాద్,ఆగస్టు,23, మెదక్ టుడే న్యూస్:**

తెలంగాణ ముదిరాజు జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం, బోయిని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల అధ్యక్షులను ఎన్నుకోవడం కొరకు ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలుగా ఉన్నటువంటి 10 జిల్లాల కన్వీనర్లను ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి జిల్లా కన్వీనర్లు గా ఉన్నటువంటి వారు ఉమ్మడి జిల్లాలో ఏ జిల్లా కొత్త జిల్లాలుగా ఏర్పడినావో ఆ జిల్లాలకు అధ్యక్షుల నియామకం జరిగే క్రమంలో వారి బాధ్యతను నిర్వహించడానికి ప్రస్తుతం కన్వీనర్లను నియమించడం జరిగింది. హైదరాబాద్ జిల్లా కన్వీనర్ గా బాపట్ల కృష్ణమోహన్ ముదిరాజ్, కో కన్వీనర్ గా గడ్డమీద శ్రీశైలం ముదిరాజ్ ను నియమించారు. అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ కన్వీనర్ గా జి .నర్సింలు ముదిరాజ్,నారాయణపేట జిల్లా కన్వీనర్ గా నవీన్ ముదిరాజ్, సిద్దిపేట జిల్లా కన్వీనర్ గా పరమేశ్వర ముదిరాజ్, కో కన్వీనర్ గా బరిగే నర్సింలు ముదిరాజ్,నిర్మల్ జిల్లా కన్వీనర్ గా హనుమాన్లు ముదిరాజ్,సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా ఏ. రాంబాబు మరియు కో కన్వీనర్ గా గోవర్ధన్ ముదిరాజ్,మెదక్ జిల్లా కన్వీనర్ గా వెంకటేశం ముదిరాజ్,కరీంనగర్ జిల్లా నేదురు సమ్మయ్య ముదిరాజ్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల్ సుమన్ ముదిరాజ్,నల్గొండ జిల్లా కన్వీనర్ గా సైదులు ముదిరాజ్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాల నుండి వచ్చినటువంటి ముదిరాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత నిధులతో ప్రజా సేవ ఆదర్శనీయం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**--- బీహెచ్‌ఈఎల్ ఎంప్లాయ్ సైబర్ కాలనీలో రూ. 7 లక్షలతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన**

**--- ఆపదలో ఆదుకునే ఉమేష్వర్ అన్నకు కాలనీవాసుల కృతజ్ఞతలు**





**రామచంద్రపురం, ఆగస్టు 23:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం, తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని బీహెచ్‌ఈఎల్ ఎంప్లాయ్ సైబర్ కాలనీలో మాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్వర్ తన సొంత నిధులు సుమారు రూ. 7 లక్షల వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి, కాలనీల సమగ్ర అభివృద్ధికి నాయకులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజల రాకపోకల సౌకర్యార్థం సొంత ఖర్చులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టిన చిట్టి ఉమేష్వర్ సేవాతత్పరతను ప్రత్యేకంగా కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎల్లవేళలా ప్రజలకు తోడుగాఉంటా:లిమాజీ కౌన్సిలర్ చిట్టి ఉమేష్వర్ అనంతరం చిట్టి ఉమేష్వర్ మాట్లాడుతూ, గతంలో తాను కౌన్సిలర్‌గా ఉన్నప్పటి నుండి పరిష్కారం కాని ఈ అంతర్గత రహదారుల సమస్య వల్ల కాలనీవాసులు తీవ్ర అవస్థలు పడ్డారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యను దృష్టికి తీసుకురాగానే, వారికి ఇబ్బందులు తొలగించాలనే లక్ష్యంతో సుమారు రూ. 7 లక్షల సొంత నిధులతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. పదవులు ఉన్నా లేకున్నా ఉస్మాన్ నగర్ గ్రామస్తులకు, సైబర్ కాలనీ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సేవ చేయడమే తన ధ్యేయమని స్పష్టం చేశారు. ఉమేష్ అన్న మాకు ఎప్పుడూ కొండంత అండ: కాలనీవాసులుఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. "రహదారుల దుస్థితిపై గతంలో జీహెచ్ఎంసీ కార్యాలయాల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పనులు కాలేదు. చివరకు మా సమస్యను చిట్టి ఉమేష్ అన్న దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి, తన సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. గతంలో కరోనా లాక్‌డౌన్ క్లిష్ట సమయంలోనూ ఆయన మాకు ఎంతో సహాయ సహకారాలు అందించారు. అంతేకాకుండా మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు వరదలు వచ్చి కాలనీ మునిగిపోయినప్పుడు కూడా స్వయంగా దగ్గరుండి మాకు ఆపన్నహస్తం అందించారు. ఆపద సమయాల్లోనూ, అభివృద్ధి పనుల్లోనూ ఎల్లవేళలా మాకు తోడుగా నిలుస్తున్న ఉమేష్ అన్నకు కాలనీవాసుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం" అని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీశైలం, మాజీ కో-ఆప్షన్ మెంబర్ శ్రీపాల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, దయాకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, ప్రేమ్, శ్రీశైలం, సాగర్, కాలనీ ప్రెసిడెంట్ సంజయ్ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ మాధవరావు, సెక్రటరీ ఏడుకొండలు, స్థానిక కాలనీవాసులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ బ్రాహ్మణ సమాజం సిద్ధం:

**- ఆగస్టు 25న ధర్నా చౌక్‌లో మహా దీక్ష'**

హైదరాబాద్,ఆగస్టు,23, మెదక్ టుడే న్యూస్:



తెలంగాణ బ్రాహ్మణ సమాజం తమ ఆత్మగౌరవ పరిరక్షణకు, హక్కుల సాధనకు సమరశంఖం పూరించింది. 'తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక', 'తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక'ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25 (మంగళవారం) నాడు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వేదికగా ఉదయం 10:00 గంటల నుండి "తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ దీక్ష" పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఉద్యమకారులకు దక్కని తగిన గుర్తింపు1,200 మందికి పైగా అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్ర సాధనలో బ్రాహ్మణ ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని నేతలు గుర్తుచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ కేంద్రంగా, ప్రొఫెసర్ చుక్కా రామయ్య ఆశీస్సులతో సాగిన ఈ పోరాట స్వరం నేటికీ తగిన గుర్తింపు పొందలేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటినా తమ ఆకాంక్షలు నెరవేరకపోగా, వలసవాదుల పెత్తనం ఇంకా కొనసాగుతోందని ఆరోపించారు.సంక్షేమ పరిషత్ నియామకాలపై ఆగ్రహం'తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్' ప్రధాన బాధ్యతల్లో సీమాంధ్ర మూలాలున్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఐక్యవేదిక తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. తెలంగాణ మట్టి బిడ్డలైన ఉద్యమకారులను పక్కనబెట్టి బయటి వ్యక్తులకు పదవులు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండించింది.అనుచిత వ్యాఖ్య లు -- బెదిరింపులపై నిరసనఇటీవల జరిగిన ఓ అంతర్గత సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ ఉద్యమకారులను ఉద్దేశించి అవమానకర రీతిలో మాట్లాడారని, "నేను పదవి వదిలేస్తే నెల రోజుల్లో ఉద్యమకారుల అంతు చూస్తాను" అని బహిరంగంగా బెదిరింపులకు దిగారని నేతలు మండిపడ్డారు.సామాజిక సామరస్య పరిరక్షణే ధ్యేయంసదరు నాయకుడు కుల దురహంకారంతో ప్రసంగిస్తూ దళిత, బహుజన వర్గాల మహిళలను తీవ్రంగా అవమానించారని ఆరోపించారు. బమ్మెర పోతన, కాళోజీ, వట్టికోట అల్వార్ స్వామి, దాశరథి, బుర్గుల రామకృష్ణారావు నుండి పి.వి. నరసింహారావు వరకు తెలంగాణ బ్రాహ్మణ సమాజం ఎప్పుడూ బహుజన వర్గాలతో ఐక్యంగా, సామరస్యంతో జీవించిందని గుర్తుచేశారు. ప్రాంతీయ అహంకారంతో కుల విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని నిరసిస్తూ ఈ ఆత్మగౌరవ దీక్ష చేపడుతున్నట్లు ప్రతినిధులు స్పష్టం చేశారు.సమాచార సేకరణ: డాక్టర్ జితేందర్ రావు తనుగుల (సీనియర్ జర్నలిస్ట్)

# ఘనంగా శబరిమల అయ్యప్ప సేవా సమాజం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





సంగారెడ్డి బ్యూరో ఆగస్టు 23:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం శబరిమల అయ్యప్ప సేవా సమాజం సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ కేంద్ర కార్యదర్శి నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి, రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్ గురుస్వామి, సుధాకర్ గౌడ్ గురుస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాజు గురుస్వామి, జిల్లా ఇన్‌ఛార్జ్ వీరేశ్ గురుస్వామి హాజరయ్యారు.నూతన కార్యవర్గ వివరాలు:గౌరవ అధ్యక్షులు: జనప్రియ రాజు గురుస్వామి (సంగారెడ్డి), జిల్లా అధ్యక్షులు: గోనె శంకర్ గురుస్వామి (సదాశివపేట),ప్రధాన కార్యదర్శి: మద్దూర్ పటేల్ శివశంకర్ (గడ్డపోతారం), ఉపాధ్యక్షులు: దేవేందర్ రెడ్డి గురుస్వామి (నందిగామ), సంస్థాగత కార్యదర్శులు: సాహితి రాము గురుస్వామి (సంగారెడ్డి), బలవంతరావు గురుస్వామి (పటాన్‌చెరు), సంయుక్త కార్యదర్శి: పరమేశ్వర గౌడ్ గురుస్వామి (సంగారెడ్డి) కోశాధికారి: ముప్పాడి సంతోష్ గురుస్వామి (సదాశివపేట).. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు గురుస్వామి మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ ఐక్యంగా నిలవాలని, సమాజంలో తలెత్తుతున్న అరాచక శక్తులను గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ.. సమాజ ప్రశాంతతకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులకు దీటుగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర కార్యదర్శి నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి మాట్లాడుతూ.. శబరిమల అయ్యప్ప సేవా సమాజం స్థాపన ఉద్దేశాలు, సమాజ శ్రేయస్సు కోసం భక్తులు నిర్వర్తించాల్సిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# లింగంపల్లిలో వైభవంగా పలారబండి ఊరేగింపు

**- ముఖ్య అతిథిగా హాజరైన అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, నందారం రమేష్ గౌడ్**

**- ఘనంగా సత్కరించిన నిర్వాహకులు రేవంత్ ముదిరాజ్**

శేరి లింగంపల్లి, ఆగస్టు 23:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి



లింగంపల్లి పరిధిలో రేవంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారి పలారబండి ఊరేగింపు మహోత్సవం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, నందారం రమేష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు రేవంత్ ముదిరాజ్ వారిని శాలువాలతో ఘనంగా సత్కరించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... లింగంపల్లి ప్రాంతంలో అమ్మవారి పలారబండి ఊరేగింపును ఓ సినిమా సెట్టింగ్‌ను తలపించేలా, కనీవినీ ఎరుగని రీతిలో ఎంతో గ్రాండ్‌గా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంతటి గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు రేవంత్ ముదిరాజ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామ ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఎల్లప్పుడూ ఉండాలని, సకల శుభాలు



చేకూరాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు మరియు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటాం: నందారం నరసింహ గౌడ్

**- మల్లికార్జున హిల్స్ ఫేస్-1 లో ఘనంగా వినాయక మండపం ప్రారంభం**

**- కాలనీవాసుల సమక్షంలో నందారం రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు**





అమీన్ పూర్ ఆగస్టు 23:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ప్రజల అవసరాలు, కాలనీల అభివృద్ధి కోసం తమ కుటుంబం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్, మల్లికార్జున హిల్స్ ఫేస్-1 లో నందారం రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాలనీవాసులతో కలిసి ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నందారం రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కాలనీవాసుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. నందారం నరసింహ గౌడ్, కాలనీవాసులు కలిసి కేక్ కట్ చేసి రమేష్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలు శరవేగంగా విస్తరిస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా, ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలోకి మారినప్పటికీ తాము నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలకు ఏ చిన్న సమస్య వచ్చినా తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.నందారం బ్రదర్స్ సేవలు అభినందనీయం: కాలనీవాసులుమల్లికార్జున హిల్స్ ఫేస్-1 కాలనీవాసులు మాట్లాడుతూ.. నందారం రమేష్ గౌడ్ తన పుట్టినరోజు సందర్భంగా కాలనీలో సొంత ఖర్చులతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అలాగే మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల మనిషిగా నిలుస్తున్న నందారం బ్రదర్స్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని కాలనీవాసులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా 'హెచ్ఆర్ లక్స్ స్టూడియో' ప్రారంభోత్సవం

**- హాజరైన మల్లారెడ్డి వర్సిటీ వీసీ డా. ప్రీతి రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- యువతను స్వయం సమృద్ధులను చేయడమే లక్ష్యం: వ్యవస్థాపకురాలు హేమలత రెడ్డి**





పటాన్‌చెరు , ఆగస్టు 23:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సౌందర్య సంరక్షణతో పాటు స్థానిక యువతకు వృత్తిపరమైన నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు బ్యూటీ అకాడమీలు వేదికగా నిలవాలని మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతి రెడ్డి ఆకాంక్షించారు. పటాన్‌చెరులో నూతనంగా ఏర్పాటు చేసిన సరికొత్త ప్రీమియం బ్యూటీ, మేకప్ అండ్ మేకోవర్ డెస్టినేషన్ 'హెచ్ఆర్ లక్స్ స్టూడియో' ను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ప్రీతి రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి ఘనంగా ప్రారంభించారు.మిసెస్ యూనివర్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ క్వీన్ 2025' విజేత హేమలత రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రీమియం స్టూడియో ఏర్పాటైందిఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.. హేమలత రెడ్డి ప్రత్యేక వృత్తి శిక్షణ పూర్తిచేసుకుని, బ్యూటీ-వెల్‌నెస్ రంగంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఈ స్టూడియోను నెలకొల్పడం అభినందనీయమన్నారు. మహిళలు, పురుషులకు అవసరమైన హెయిర్ కేర్, స్కిన్ ట్రీట్‌మెంట్స్, నెయిల్ కేర్, ఫేషియల్స్ వంటి సమగ్ర సేవలతో పాటు వీఐపీ ప్రైవేట్ క్యాబిన్లు, గోప్యతకు ప్రాధాన్యతనిస్తూ తీర్చిదిద్దిన వాతావరణం కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంటుందన్నారు. కేవలం బ్యూటీ పార్లర్‌గానే కాకుండా, త్వరలోనే ప్రొఫెషనల్ బ్యూటీ అకాడమీని ప్రారంభించనుండటం శుభపరిణామమని పేర్కొన్నారు.అనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు హేమలత రెడ్డి మాట్లాడుతూ.. "పటాన్‌చెరు పరిసర ప్రాంత ప్రజలు ప్రీమియం సెలూన్ సేవల కోసం గచ్చిబౌలి, హైటెక్ సిటీ, బంజారాహిల్స్ వెళ్లాల్సిన అవసరం లేకుండా అంతర్జాతీయ స్థాయి లగ్జరీ అనుభవాన్ని ఇక్కడికే తీసుకువచ్చాం. అంతేకాకుండా, స్టూడియో ప్రారంభించిన నెల రోజుల్లోనే లి'హెచ్ఆర్ లక్స్ స్టూడియో బ్యూటీ అకాడమీ'ని ప్రారంభిస్తున్నాం. ప్రొఫెషనల్ మేకప్, హెయిర్ స్టైలింగ్, నెయిల్ ఆర్ట్, కాస్మోటాలజీ, పర్మనెంట్ మేకప్ వంటి అధునాతన కోర్సులలో ప్రాక్టికల్ శిక్షణ అందించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి స్వయం సమృద్ధులను చేయడమే మా లక్ష్యం" అని తెలిపారు.లిహెచ్ఆర్ లక్స్ స్టూడియో' ప్రత్యేకతలు: బ్రైడల్, హెచ్‌డీ, ఎయిర్‌బ్రష్, రిసెప్షన్ ఽ ముహూర్తం మేకప్స్.అధునాతన హెయిర్ ట్రీట్‌మెంట్స్, కలరింగ్ ఽ హైలైట్స్.స్కిన్ ట్రీట్‌మెంట్స్, ఫేషియల్స్, నెయిల్ ఆర్ట్ ఽ ఎక్స్‌టెన్షన్స్.పర్మనెంట్ మేకప్ , శారీ డ్రేపింగ్ ఽ జ్యువెలరీ రెంటల్ సదుపాయం.త్వరలో ప్రారంభం కానున్న బ్యూటీ అకాడమీలో ప్రాక్టికల్ శిక్షణ, సర్టిఫికేషన్ కోర్సులు.మరిన్ని వివరాలకు సంప్రదించండి: 9959154371 / 9963980259...

# అధికారుల కనుసైగల్లో బిల్డర్ల దందా.?

- ముని్సపల్ అనుమతులు ఉన్న బిల్డర్లు ఎంతమంది.?
- ముని్సపల్ అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా నిర్మాణాలు
- అంతస్తులకు అనుమతులు 8 అంతస్తుల వరకు నిర్మాణాలు
- కోర్టు స్టేలను అడ్డుపెట్టుకుని అక్రమ అంతస్తులు
- నాణ్యతకు తిలోదకాలు ప్రమాదాలు జరిగినప్పుడే అధికారుల హడావుడి
- నాలుగు రోజుల్లో మళ్లీ అదే అక్రమ నిర్మాణాల తంతు
- స్థానిక ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల కనుసైగల్లోనే నిర్మాణాల దందా.?
- అక్రమాలను వెలుగులోకి తెస్తే రిపోర్టర్లపైనే కేసులు
- అక్రమ నిర్మాణాలపై కథనాలు రాస్తే ఎక్స్టార్షన్ పేరుతో అక్రమ కేసులు







**హైదరాబాద్,ఆగస్టు,23, మెదక్ టుడే న్యూస్:** గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకప్పుడు నిర్మాణ రంగంలో అనుభవం, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నవారే బిల్డర్లుగా నిర్మాణాలు చేసేవాళ్లు కానీ ఇప్పుడు దారినపోయే దానయ్య కూడా బిల్డర్గా మారుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముని్సపల్ అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టడం, అనుమతించిన దానికంటే అదనపు అంతస్తులు నిర్మించడం, నిబంధనలను బేఖాతరు చేయడం నగరంలో పరిస్థితి నిత్యకృత్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## ధనార్జనే ధ్యేయంగా.. నాణ్యతకు తిలోదకాలు

భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సి ఉండగా.. కొందరు అక్రమ బిల్డర్లు ధనార్జనే లక్ష్యంగా, ఖర్చు తగ్గించుకునేందుకు నాసిరకం సిమెంట్, డస్ట్ కలిసిన మెటీరియల్, నాణ్యత లేని ఇసుక, ఇనుము వంటి వాటిని వినియోగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుభవం లేని మేస్త్రీలు, కార్మికులతో పనులు చేయిస్తూ నిర్మాణ వ్యయాన్ని తగ్గించుకోవడమే లక్ష్యంగా వ్యవహరించడంతో భవనాలు కూలిపోతున్నాయని పలువురు పేర్కొన్నారు. ఫలితంగా నిర్మాణంలోనే గోడలు బీటలు వారడం, స్లాబ్లకు సమస్యలు రావడం, కొన్నిచోట్ల నిర్మాణాలు కూలిపోవడం వంటి అనేక సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం

అక్రమ నిర్మాణాలు ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం కలిగించే అంశం మాత్రమే కాదు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిర్మాణ కార్మికులు సైతం సరైన భద్రతా చర్యలు లేకుండా పనిచేస్తుండటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కార్మికులు భవనాలపై నుండి పడి మరణించిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఆ నిర్మాణాలపై ఇప్పటివరకు ముని్సపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆర్థిక లావాదేవీలే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన ప్రతిసారీ అధికారులు హడావుడిగా తనిఖీలు, కూల్చివేతల ప్రకటనలు చేయడం.. కొద్ది రోజులకే పరిస్థితి మళ్లీ యథాతథంగా మారడం విమర్శలకు తావిస్తోంది.

## " స్టే" పేరుతో అక్రమాలకు శ్రీకారం.?

కొన్ని నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన తర్వాత కోర్టులను ఆశ్రయించి మధ్యంతర ఉత్తర్వులు తెచ్చుకుని, వాటిని అడ్డుపెట్టుకుని నిర్మాణాలను కొనసాగించడం సర్వసాధారణంగా మారింది. ఆ కోర్టు స్టే ని తొలగించడానికి ముని్సపల్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కనీసం కౌంటర్ కూడా వేయని కేసులు ఎన్నో ఉన్నాయి దానికి కారణం అక్రమ నిర్మాణదారులతో టౌన్ ప్లానింగ్ అధికారులు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు కుమ్మకు కావడమే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకోసమే ఎన్ని సంవత్సరాలు గడిచిన ముని్సపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కౌంటర్ వెయ్యరు. కోర్టు ఉత్తర్వుల అసలు పరిధి, అమలు పరిస్థితులను పరిశీలించకుండా వాటిని అక్రమ నిర్మాణాలకు రక్షణ కవచంగా మార్చుకుంటే ప్రజా భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అధికారుల కనుసైగల్లోనేనా.?

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు ఫిర్యాదులు చేసిన ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు కొనసాగుతున్నాయంటే పర్యవేక్షణ వ్యవస్థ ఎక్కడ విఫలమవుతోందో చెప్పాల్సిన బాధ్యత ముని్సపల్ శాఖ మంత్రిపై, కమిషనర్లపై ఉంది. అక్రమ నిర్మాణాలకు ఎవరి అండదండలు ఉన్నాయో సమగ్రంగా విచారణ జరపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రమాదం జరిగినప్పుడే మేల్కొంటారా.?


అక్రమ నిర్మాణాలు కూలిన తర్వాత, కార్మికుడు ప్రాణాలు కోల్పోయిన తర్వాత లేదా ప్రజలు గాయపడిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే నిర్మాణ దశలోనే అక్రమాలను గుర్తించి అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్, ఏసీపీలో ప్రాథమిక దశలోనే అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నరన్న విమర్శలు ఉన్నాయి. ప్రమాదం జరిగిన రోజున అధికారులు రంగంలోకి దిగి హంగామా చేయడం.. నాలుగు రోజులు గడవకముందే అదే ప్రాంతంలో మరో అక్రమ నిర్మాణం యదేచ్ఛగా మొదలవుతుందన్న విమర్శలు ప్రభుత్వ యంత్రాంగం పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.
ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే మీడియా కథనాలను అధికారులు స్వాగతించాల్సింది పోయి.. అక్రమ నిర్మాణాలపై వార్తలు రాసిన రిపోర్టర్లపైనే అక్రమ కేసులు పెట్టడం మరింత దురదృష్టకరమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడం జర్నలిస్టుల బాధ్యత. నిజంగా వార్తల్లో అవాస్తవాలు ఉంటే చట్టపరమైన మార్గాల్లో సమాధానం ఇవ్వాలి తప్ప.. కేసులతో గొంతు నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి. ఇటీవల అక్రమ నిర్మాణాలపై కథనాలు రాస్తున్న రిపోర్టర్ల పై ఒక పథకం ప్రకారం బిల్డర్లు ఎక్స్టార్షన్ పేరుతో తప్పుడు కేసులు పెట్టడం సర్వసాధారణంగా మారింది. రిపోర్టర్ల పై ఫిర్యాదులు రావడమే ఆలస్యం క్షణాలలో ఎఫ్ఐఆర్ లు నమోదవుతున్నాయి. ఫిర్యాదులపై కనీస ప్రాథమిక విచారణ జరగకుండానే అంటే బిల్డర్ల ద్యం, ఆర్థిక బలం ఎంత తీవ్రస్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు.


## ఎవరి ప్రాణాలకు ఎవరు బాధ్యులు.?

ప్రభుత్వం దృష్టికి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు, మీడియా కథనాలు వస్తున్న ఎలాంటి చర్యలు లేకపోతే.. రేపు ఏదైనా భారీ ప్రమాదం జరిగితే అందుకు బాధ్యత ఎవరిది.? ముని్సపల్ అధికారులదా.? స్థానిక ప్రజాప్రతినిధులదా.? ప్రాణనష్టం జరిగిన తర్వాత పరిహారాలు ప్రకటించడం కంటే ముందుగానే ప్రమాదాలను నివారించడం ప్రభుత్వ బాధ్యత. గ్రేటర్ హైదరాబాద్లో ఉన్న మూడు ముని్సపల్ కమిషనర్ కార్యాలయాల పరిధిలో అనుమతులు, నిర్మాణ నాణ్యత, అదనపు అంతస్తులు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇకనైన కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతుందా.? లేక మరో ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తుందా.? అన్నదే నగరవాసుల ప్రశ్న.

# భగత్ ఇంటి పెరటిలో పూసిన బ్రహ్మ కమలం.

**అరుదైన పుష్పానికి ప్రత్యేక పూజలు......**





**రాజాపేట, ఆగస్టు 23**
రాజాపేట మండలం జాల గ్రామంలోని భగత్ సింగ్ ఇంటి పెరటి స్థలంలో అరుదైన బ్రహ్మ కమలం పుష్పం పూసింది. ఏకాదశి పర్వదినం రోజు శనివారం రాత్రి బ్రహ్మ కమలం వికసి ంచడంతో ఠాగూర్ భగత్ సింగ్ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారి ఠాగూర్ శాన్వి చే ప్రత్యేక పూజలు చేయించారు మంగళహారతి, త్రిదళ బిల్వంతో బ్రహ్మ కమలానికి పూజలు జరిగాయి. అరుదైన పుష్పాన్ని చూసేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో భగత్ ఇంటికి తరలివచ్చారు.

# బీర్ల ఫౌండేషన్ ద్వారా బియ్యం అందిస్తున్న పిండికూర మహేష్



**రాజాపేట ఆగస్టు 23** రాజపేట గ్రామంలో ఇటీవల మరణించిన సిరిపంగ నరసింహులు కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పిండికూర మహేష్, ఐరేని నవీన్, రేగు సిద్ధులు, ఎర్ర గోకుల కిష్టయ్య, కొత్త ఉమేష్, శిగుళ్ళ మల్లేష్,ఎమ్ డి హైమద్,ఎర్రగోకుల అశోక్, సిరిపంగ కరుణాకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజ.



**రాజాపేట ఆగస్టు 23**
మండల కేంద్రమైన రాజపేట నెహ్రూ నగర్ లో ఉన్న పోచమ్మ గుడి స్థానంలో నూతన దేవాలయ నిర్మాణానికి ఆదివారం రోజున భూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమాన్ని సాంప్రదాయపద్ధంగా, వేదమంత్రోచారణలతో, ప్రముఖ వాస్తు పంతులు శ్రీనివాస రుషి నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ నిర్మాణ, సలహా కమిటీ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, ఆడెపు రామకిష్టయ్య, పొట్టబత్తిని నరహరి, కూర ఉప్పలయ్య, సాధనబోయిన శంకర్, సురేష్ , ఎర్ర గోకుల జశ్వంత్ ,చలిమిడి వెంకటేష్, కాకల్ల ఉపేందర్, కాకళ్ళ చిన్న ఉపేందర్,చిగుళ్ల బీరయ్య, రేగు సిద్ధులు, కాకల్ల రామచంద్రం, చలమలపల్లి లక్ష్మన్, నాగపురి పుల్లయ్య, ప్రవీణ్, చుంచు నారాయణ, సకినాల ఉపేందర్,నాగరాజు ,వడ్డెర ఐలయ్య, పాల్గొన్నారు.

# లోక కల్యాణార్థం రామకోటి లిఖిత మహాయజ్ఞం

- రాంసాగర్లో భద్రాచల రామకోటి పుస్తకాల పంపిణీ చేసిన
- భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**గజ్వేల్ ఆగస్టు 23**
లోకకల్యాణమే లక్ష్యంగా, శ్రీరామ నామమే శక్తిగా శ్రావణమాసంలో 10 కోట్ల శ్రీరామ నామ లిఖిత మహా సంకల్పానికి శ్రీరామ కోటి భక్త సమాజం శ్రీకారం చుట్టిందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు తెలిపారు. ఆదివారం రాయిపోల్ మండలం రాంసాగర్ గ్రామంలోని రామాలయంలో భద్రాచలం నుంచి వచ్చిన నూతన రామకోటి పుస్తకాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అందజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ రామనామం పలికే, లిఖించే ప్రతి హృదయం పవిత్రమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరామ నామాన్ని స్మరిస్తూ, లిఖిస్తూ ఈ మహా సంకల్పంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 10 కోట్ల లిఖిత శ్రీరామ నామాలను పూర్తి చేసి భద్రాచలానికి సమర్పించడమే మహా సంకల్పమని, ఇది కేవలం లిఖిత యజ్ఞం మాత్రమే కాకుండా భక్తి, ధర్మం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని ప్రజల్లో మరింతగా పెంపొందించే మహోద్యమమని పేర్కొన్నారు. గత మూడు దశాబ్దాలుగా భక్తులను అధ్యాత్మిక మార్గంలో నడిపిస్తున్నామని తెలిపారు.రామాలయ అధ్యక్షులు ఎనిశెట్టి వెంకటేశం మాట్లాడుతూ తమ గ్రామ భక్తులకు ఇంతటి మహాభాగ్యాన్ని కల్పించిన రామకోటి రామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిని ఆదిరెడ్డి, బిక్కుమల్ల నాగేష్, శ్రావణ్, బిక్షపతి, మెట్టయ్య, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..